Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

315770

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Friday, 17-9-43 No. 142

భారతసమస్యలు: వేవెలు ప్రభువు సమీక్ష

ప్రతిష్టంభనమును అంత మొందించు ఉద్దేశం

లండను, సెప్టెంబరు 16:—

నేటిదినం బ్లిట్రింక్లబ్ వారొసగిన విందులో వేవెలుప్రభువుగారు పన్యసించుచు మధ్యప్రాచ్యయుద్ధంలో భారతదేశమొనర్చిన అఖండ సహాయాన్ని ప్రశంసించి, భారతసమస్యలను వివరించి, ప్రతిష్టంభన పరిష్కారమొనర్ప తాను సంకల్పించుకొనినట్లు సూచించిరి. వారి ఉపన్యాససంగ్రహం ఈ దిగువ ప్రకటింపబడినది.

జర్మనీనలె జపానుగూడ సంపూర్ణముగా ఓడింపబడినగాని యుద్ధము సమాప్తముకాదనియు, ప్రాచ్యఖండమునకును, మనకును ప్రపంచమునకును పైనిక, ఆర్థిక భద్రత యేర్పడదనియు మీరందరు గ్రహింతురని నమ్ముచున్నాను.

యుద్ధములో భారతదేశము చేసిన సహాయము

ఈ యుద్ధములో ఇండియా మనకు చేసిన సహాయము విషయమై కొంత చెప్పదగి యున్నది. ఈ సహాయముగూర్చి స్వయముగా నాకుబాగుగా తెలియును. ఇండియా సహాయములేనిది మన ప్రస్తుత విజయములకు మూలాధారమైన దూరప్రాచ్యమును మనము రక్షింప గలిగియుండె డివారము కాము. ఈనాడు, పాలస్తీనా, సిరియా, ఇరాక్, పర్షియా దేశములలో మనకు సహాయము చేసినది భారతసైనికులే. ఇందుకుగాను మిత్రమండలివారు భారతదేశమునకు కృతజ్ఞతాబద్ధులై యున్నారు. ఎన్నటికినివారిసహాయము మరువరని నిశ్చయముగా చెప్పగలను, యుద్ధం ప్రారంభమైన మొదటి రోజులలో భారతదేశము తన సైనికులను, రైల్వేసామగ్రి, నదీనాకలు మున్నగు సామగ్రినంతటిని పశ్చిమఖండమునందలి మనకు పంపుచుండెను. ఈ కారణముచేత ఇప్పుడు మధ్యప్రాచ్యమునందు మనకు తోడ్పడుటకై భారతదేశములో సైనికులు, సామగ్రి చాలా తక్కువపడినవి. 1941 సం॥మున జపాను యుద్ధములో ప్రవేశించినప్పుడు, భారతదేశము క్రొత్తరకపు శత్రువును, క్రొత్తరకపు యుద్ధమును యెదుర్కొనుటకు సన్నాహములు చేయవలసివచ్చుటచేత భారతదేశ వ్యవస్థయంతయు తారుమారయ్యెను. సింగపూరు బర్మాలను మనకు దక్కించుటకై సరిగా తర్ఫీదు నొందనట్టియు, సరియైన ఆయుధములు లేనట్టి సైనికులను భారతదేశము పంపెననుగూడ ఈ సందర్భమున తెలుపగియున్నది భారతదేశమునకే ఉపద్రవము కలుగునట్లు కనబడెను, కాని దేశమునందలి వస్తువులు పరిమితమగుటచేత ఈ ఉపద్రవమును వారించుటకు సరియైన యేర్పాట్లుచేయ వీలులేకపోయెను. ఇట్టియేర్పాట్లను భారతదేశము నేయవలసివచ్చుటచే భారతదేశమునకు భారమధికమయ్యెను. ఈ భారమువల్ల భారతదేశ మింకను కష్టపడుచున్నది. ఇంకా యెక్కువభారమును మనము భారతదేశముపై మోపరాదు.

భారతదేశఋణము తీర్చెదను

భారతదేశములో నే నవలంబింపబోవు విధానమునుగూర్చి ప్రస్తుతసమయమున ఎక్కువగా చెప్పరాదని మీ రాశింపదగు. ఐనను నా మనఃఫలకమున బాగుగా నాటుకొనియున్న కొన్నివిషయములను తెలిపెదను. భారతదేశముయెడల నాకు నిజమైన ప్రేమ, భారతప్రజలయెడలనిజమైనసానుభూతికలదు యవ్వనమునందు బాగ్యత యెరుంగని రోజులలో మూడు సంవత్సరములు నేను భారతదేశములో సామాన్య సైనికుడుగా పనిచేసి యుంటిని. రెండు సంవత్సరములు అమితమను బాగ్యతతో కూడిన సర్వసేనాపతి ఉద్యోగమును నిర్వహించితిని. సైనికముగా నాకు కలిగిన విజయముల కన్నిటికిని భారతసైన్యమే కారణము. ఇందుకు నేను భారతదేశమునకు చాలా ఋణపడియున్నాను. ఈ ఋణమును తీర్చుటకు నేను వాంఛించుచున్నాను.

రెండవది, ప్రాచ్యదేశముల యందలి పరిపాలనా విధానమునకు సంబంధించిన సమస్యలలో నాకు కొంత పూర్వానుభవము కలదు. గత యుద్ధసమయమున సిరియాలోను గత యుద్ధానంతరము ఈజిప్టులోను నాకు పరిపాలనా సంబంధమగు అనుభవము కలిగెను. అటుతరువాత పాలస్తీనా మున్నగు దేశములలో నాకు అనుభవము కలిగెను. ప్రాచ్యఖండములో నొప్పవారగు నిద్దరిక్రింద పనిచేసితిని. వీరిలో మొదటివాడు ఎలెన్బీ ప్రభువు. రెండవవాడు లిన్‌లిత్గో ప్రభువు. ఈజిప్టులో ఎలెన్బీ ప్రభువు చేసిన పనిని బ్రిటిషువారు సరిగా గ్రహింపక పోయినను ఆలోచన పరులగు ఈజిప్షనులు దానినిసంపూర్ణముగా గ్రహించుచున్నారు. ఇట్టులే లిన్‌లిత్గో ప్రభువు 7½ సం॥లు భారతదేశములో చేసిన మహత్తరమైన సేవగూడ సరిగా గ్రహింపబడియుండలేదు. లిన్‌లిత్గో ప్రభువుతో కలిసి భారతప్రభుత్వ కార్యనిర్వాహకసభలో నేను 2½ సం॥లు పనిచేసియుంటిని. ప్రధాన సైనిక సమస్యలను గూర్చి ఆయనతో తరుచుగా ఆలోచించుచుంటిని. ఈ కారణము చేత ఆయన యెంత బుద్ధికుశలుడో, ఎంత శక్తిసంపన్నుడో స్వయముగా నేను తెలిసికొన గలిగితిని. కష్టసమయమున ఆయనపై ఆధారపడ వీలనను నమ్మకము నాకు కలిగినది. ఇంతకాలం ఇంతధైర్యముతో మనకొకడు యింతగొప్ప భారమును నిర్వహింపగలిగి యుండెడివాడు కాడు.

మూడవది భారతదేశముయొక్క సంపూర్ణ స్వాతంత్ర్యాశయము సిద్ధించుటకు ఈ దేశమునందలి అన్ని పార్టీలవారు అన్ని వర్గములవారు వీలైనసహాయమంతయు చేయగోరుచున్నారను నమ్మకము నాకు కలిగినది.

నాల్గవది క్రూరులను, విశ్వాసఘాతకులను అగు జపానువారిపై పగసాధించుట.

భారతదేశములో నెదుర్కొనవలసిన సమస్యలు

భారతదేశములో నేను మూడు ముఖ్య సమస్యల నెదుర్కొనవలసియున్నది. అవి యేవనగా (1) త్వరలో సంపూర్ణవిజయము కలుగుటకు జపానుతో యుద్ధము చేయుట. (2) భారతదేశమునకు ప్రాణకుల్యమైనదైనందున పరిపాలనా వ్యవహారములను, ఆర్థిక, సాంఘిక సమస్యలను పరిష్కరించుట. భారతదేశ జనాభా విపరీతముగా పెరుగుచున్నది. ఈ విధముగా జనాభా పెరుగుచో యిదివరకు కంటె 3, 4 లక్షల ప్రజలకు అన్నవస్త్రములు, విద్యనిచ్చి పోషింప వలసి యుండును. ఈ సమస్యను తలపోయుచో నెవ్వనికైనను భయము కలుగక మానదు.

ప్రతిష్టంభ నివారణము

భారత దేశములో రాజకీయాభివృద్ధి కలిగించు సమస్య అన్ని సమస్యలకంటె యెక్కువ ముఖ్యమైనదని కొందరు తలచుచున్నారు. ఇందువిషయమై ఒక్కమాట మాత్రము చెప్పెదను. ప్రస్తుతము భారతదేశములో నేర్పడిన రాజ్యాంగ ప్రతిష్టంభనమును సాధ్యమైనంత త్వరలో తొలగింపవలెనని ఈ దేశమునందును, భారతదేశమునందు ప్రముఖులగు వారు చాలామంది కోరుచున్నారను విషయమును నేను సంపూర్ణముగా గ్రహించుచున్నాను. ఈ ప్రతిష్టంభనమును తొలగించు టెంత కష్టమో గూడ నాకు తెలియును. నేను నిర్వహింపవలసిన పని లెన్ని కష్టములతోను, ఎన్ని

(2 వ పేజి చూడుడు)

సాలెర్నో యుద్ధస్థితి మిత్రసేనలకు అనుకూలంగ మారినది

జర్మనుసేనలు వెనుకంజవేయుచున్నవి

ఆల్జీరియా, సెప్టెంబరు 16.—

సాలెర్నోవద్ద జర్మను సైనికశ్రేణి కొంతవరకు అమెరికను అయిదవ సైన్యముచే భేదింపబడెను. అమెరికను అయిదవ సైన్యం ఫిరంగులతోను టాంకులతోను తీవ్రంగా పోరాడుచున్నది. జర్మనులు అతి కిరాతకంగా పోరాడి ఆక్రమించిన ప్రదేశములను అమెరికనులు తిరిగి వశపరచుకొనిరి.

సాలెర్నోవద్దనున్న అమెరికను పంచమసైన్యంతో దక్షిణమునుండి వచ్చుచున్న జనరలు మాంటుగామెరీగారి బ్రిటిషు అష్టమసైన్యం కలిసికొనెను.

బ్రిటిష్ అష్టమసైన్యం స్కాలియానుంచి 25 మైళ్లు ఉత్తరంగాఉన్న సాఫ్రీకి త్వరగా చేరుచున్నది. సాలెర్నో యుద్ధరంగ దక్షిణ భాగమునుండి సాఫ్రీకి రస్తామీదుగా 45 మైళ్లదూరం కలదు. సూటిగా విమానంమీద పోతే 40 మైళ్లదూరం కలదు.

క్రొత్తసేనలు

అమెరికను పంచమసైన్యమునకు సేనానియైన జనరలు క్లార్కుగారు యీ క్రింది రీతిగా ఒక ప్రకటనచేసిరి.

మీరు అసంఖ్యాక ధైర్యసాహసములతో పోరాడి స్థిరస్థావరమును సంపాదించియున్నారు. ఇందుకు మిమ్ములనభినందించుచున్నాను. మీకు సహాయార్థంగా క్రొత్త సేనలువచ్చి దిగుచున్నవి. జనరలు మాంటుగామెరీ తన అష్టమసైన్యాన్ని అతివేగంగా నడిపించుకొని వచ్చుచున్నాడు. కొన్ని గంటలలోనే అతనిసైన్యం మనలను కలిసికొనగలదు. అష్టమసైన్యం పంచమసైన్యం కలిసినే పిల్సు మీదకుదండయాత్ర సాగించగలదు. రోమ్ నగరంమీదకున్నూ ఉత్తరంగాఉన్న ఇతర పట్టణాల మీదకున్నూ దండెత్తగలదు. జర్మను అధికార పీఠమునుండి ఇటలీకి విముక్తి కలుగజేయగలదు.

అష్టమసైన్యం 60 మైళ్ల దూరంలో ఉన్నది

సాలెర్నో యుద్ధరంగంలోని దక్షిణ కొనలో అగ్రోపోలీ కలదు. అగ్రోపోలీకి దక్షిణంగా 60 మైళ్ళలో ఉన్న స్కాలియాకు బ్రిటిష్ అష్టమసైన్యం బెల్వెడీరునుండి వచ్చి చేరినది. కనుక సాలెర్నో యుద్ధరంగమునకు 60 మైళ్ళ దూరంలో బ్రిటిషు అష్టమ సైన్యంకలదు. నిన్నటిదినం అష్టమ సైన్యం బెల్వెడీరువద్ద ఉన్నదని వార్త తెలిపెను. ఇటలీ పట్నము కోస్తాలో బెల్వెడీరు కలదు.

సాలెర్నోవద్దకు క్రొత్త మిత్రసేనలు వచ్చి దిగుచునే యున్నవి. బ్రిటిషు డెస్ట్రాయరు నావలు సముద్రతీరమునకుపోయి శత్రువుల స్థానముల మీద ఫిరంగులను కాల్చుచున్నవి. పెద్ద యుద్ధనావలు కూడా ఫిరంగులను కాల్చుచున్నవి.

యుద్ధనావలు మిత్రవిమానదళము లున్నూ యీ రీతిగా తోడ్పడుచుండుటవల్ల అమెరికను పంచమసైన్యం సాలెర్నో వద్ద స్థిరంగా నిలిచి పోరాటం సాగించగల్గుచున్నది.

ఇటాలియనులకు జర్మను వాచ్పరిక

లండను, సెప్టెంబరు 16:—

జర్మరుకంట్రోలులో ఉన్న రోము రేడియో నేడు బుధవారంరాత్రి ఇట్లు ప్రకటించెను:—

తప్పించుకొని పారిపోయెడి యుద్ధఖైదీలను బ్రిటిషుసైనికులకు ఇటాలియనులు తోడ్పడినయెడల, అట్టి ఇటాలియనుల నేర నివారణ జర్మను మిలిటరీ న్యాయశాసనం ప్రకారంగా జరుపబడును.

రాజకీయ ఖైదీల విడుదల: బెంగాలు అసెంబ్లీలో చర్చ

అడ్జరనుమెంటు తీర్మానం నిరాకరింపబడెను

కలకత్తా, సెప్టెంబరు 16:—

ఇండియారక్షణ చట్టం 26 వ నిబంధనప్రకారం నిర్బంధించుట క్రమవిరుద్ధమని కలకత్తా హైకోర్టువారు, ఫెడరలుకోర్టువారు గూడ తీర్పుచెప్పిన పిమ్మట బెంగాలు ప్రభుత్వంవారు ఆవిధంగ నిర్బంధింప బడినవారిని విడువకుండుటను గూర్చి బెంగాలు అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీవారు ప్రతిపాదించిన అడ్జరనుమెంటు తీర్మానము 111-66 వోట్లతో నిరాకరించబడినది.

మంత్రివర్గ పార్టీసభ్యుడగు ఎ. ఆర్. సిద్దికీగారు రాజకీయఖైదీలు యిదివరకు మంత్రివర్గం అధికారంలోకన్న యీ ప్రభుత్వాధికారంలో భద్రంగా నున్నారని చెప్పిరి.

సర్ నాజిముద్దీనుగారు చర్చకు బదులు చెప్పుచు, యీప్రతిపాదన రాజకీయతంత్రంగా నుందన్నారు. నేడు ఖైదీలవిడుదల కోరుచున్నవారే వారినిదివరకు జెయిలులో ఉంచుటకు బాధ్యులు. ప్రతికూలపక్ష సభ్యులను శాసనసభ జరుగుటకు ముందే తాము విడుదలచేసి సభలో తమ నెదుర్కొనుటకు అవకాశమిచ్చితిమనిరి. 1941 డిశంబరులో తాము మంత్రివర్గం వీడినపుడు 300 సెక్యూరిటీఖైదీలే యుండిరి. గత ఏప్రిలులో తాము తిరిగి మంత్రిపదవి స్వీకరించేవరికి యీసంఖ్య 1500 వరకు పెరిగిందని చెప్పిరి.

ఫెడరలుకోర్టుతీర్పు కి కేసులకు మాత్రం సంబంధించి యున్నది. వారిలో యిద్దరిని గూర్చి న్యాయవిషయమున సలహా గైకొని యిద్దరిని విడచితిమి. దానినిబట్టి రాష్ట్రభద్రతకు చెడుగులేని సందర్భములో ఖైదీలను విడుచుటకు ప్రభుత్వానికి ఆక్షేపణ లేదని తెలియజేసిరి. మిగిలినవారు హెబియసు కార్పసు దరఖాస్తు చేసుకోవచ్చునిరి. హైకోర్టువారుగాని ఫెడరలు కోర్టువారుగాని వారు నిర్బంధించరాదనలేదు. నిర్బంధించడానికి అనులు జరిపిన చర్యలో కొంచెం న్యాయశాస్త్ర కట్టుబాటు లనుసరించుటలో పొరబాటు జరిగిందని మాత్రం చెప్పిరి. ప్రభుత్వంవారు కోర్టుతీర్పులు ననుసరించి, ఖైదీలందరిగూర్చి ప్రతికేసు పునరాలోచనచేసి, విడుదలచేయగలవారందరిని విడుదలచేస్తున్నారనిరి. రహస్యంగా పని చేయు సంస్థల సభ్యులను మాత్రం విడుదల చేయలేదనిరి.

జయప్రకాశ నారాయణ అగవడెను

శాసనసభ్యులు ప్రస్తుత పరిస్థితులను గమనించాలని ప్రధానమంత్రి కోరెను. సైగాను నుండి ప్రచారంజరుగుచున్నది. ఇక్కడవారిని కుట్రలు చేయమని వారు కోరుచున్నారు. వారిచటికి రాప్రయత్నించుచున్నారు. ఇక్కడ కుట్ర సంస్థలలోని సభ్యులు చురుకుగ పనిచేయ ప్రయత్నించుచున్నారు. యజప్రకాశనారాయణగారు కలకత్తాకు వచ్చియుండిరని గూడ ప్రధాని తెలిపెను. అయితే వారి నెందుకు అరెస్టు చేయలేదని అడుగ వారు కలకత్తా వీడిపోయిన పిదప ఆ విషయం పోలీసులకు తెలిసిందనిరి.

డా॥ శ్యామప్రసాదముఖర్జీగారు మాట్లాడుచు, హైకోర్టువారు విడుదల చేసినవారిని 1818 రిగ్యులేషను ప్రకారం తిరిగి అరెస్టు చేసే ఉత్తరువు ప్రధాన మంత్రిగారికి తెలిసి జారీ చేయబడిందా, లేక గవర్నరుగారు, సెక్రటారియటువారు చేసిరా యని ప్రశ్నించిరి. సర్ నాజిముద్దీనుగారికి తెలియకుండా ఆపని జరిగియుంటే వారు వెంటనే రాజీనామా నివ్వవలెనని తెలిపిరి.

ప్రతిపాదన వోటునకు పెట్టగ 111 ప్రతికూలంగను 66 గురు అనుకూలంగా వోటు చేసిరి.

ప్రతికూల పక్షములన్నియు తీర్మానానికి అనుకూలంగాను, యూరోపియనులు మంత్రివర్గంవారు ప్రతికూలంగాను ఓటుచేసిరి.

ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగ నుండిన జె. ఆర్. బ్లేకుగారు, తమ వైరివేటులేఖను అధికారులకు పోకుండా చేసినందున రాజీనామా నిచ్చిరాయని అడుగ, ప్రధానమంత్రి తనకా విషయం తెలియదనిరి. తిరిగి పనిలోకి పిలుతురా యని అడుగ, బ్లేకుగారు యీవాతావరణంలో వెడలిపోతున్నారనిరి.

అక్టోబరు 1-వ తేది

ఆంధ్రదేశమున 6 కేంద్రాలలో

అఖండమైన విడుదల!

ఇందు కనులకు మిరుమిట్లు గొల్పు ట్రిక్కులు, భయానకహృదయ విదారక సర్వభూతసృష్టిభరణ సంహారణకర్త ప్రళయకారకుని

"విశ్వరూపప్రదర్శనము"

తరుణము పోగొట్టుకొనక వెండి తెరపై చూడండి.

విడుదల కేంద్రములు:

దుర్గాకళామందిరం బెజవాడ.	సరస్వతీటాకీస్ గుంటూరు.	కృష్ణ సినిమా రాజమండ్రి.
పూర్ణా థియేటర్ వైజాగ్.	క్రౌన్ టాకీస్ కాకినాడ.	తెనాలి ?

నవరోసిస్కు రష్యనుల వశమైనది

మాస్కో, సెప్టెంబరు 16:—

నోవోరోసిస్కు (నల్లసముద్రతీరపు రేవు) రష్యనుసేనలచే ఆక్రమింపబడెనని అధికారిత్యా ప్రకటింపబడెను.

రోమ్నీ లాబావాయా పట్టణాలు రష్యనులచే ఆక్రమింపబడెనని అధికారిత్యా ప్రకటింపబడెను.

రష్యను సంకల్పంగూర్చి జర్మను ప్రకటన

లండను, సెప్టెంబరు 16:—

జర్మను వార్తాసంఘము గురువారంరాత్రి ఇట్లు ప్రకటించెను:—

రాస్లావు మాస్కో గనరములమధ్య రష్యనులు తమసేనను ఎక్కువగా కేంద్రీకరించుచున్నారు. స్మాలెంస్కుకు మాస్కోకు మధ్యకూడా కేంద్రీకరించుచున్నారు. ఇవి రెండును స్మాలెంస్కుకు పోయే రాజమార్గములు. స్మాలెంస్కుమీదకు దండెత్తవలెనని రష్యనులు అచట తమ సేనలను కేంద్రీకరించుచున్నవి.

లెనిన్గ్రాడువంకకు రష్యను దండయాత్ర

లడ్లోగా సరస్సుకు దక్షిణంగా రష్యను సేన నిన్న తీవ్రదండయాత్ర సాగించెను లెనిన్గ్రాడు నగరమును చుట్టుముట్టియున్న జర్మను సేనయొక్క ఉత్తరప్రాంతముపై దండెత్తుటకు రష్యనుసేన ప్రయత్నించుచున్నది.

నవరోసిస్కు విజయాభినందనవారం

మాస్కో, సెప్టెంబరు 16:—

నవోరోసిస్కు రేవుపట్టణమును ఆక్రమించిన రష్యను సైన్యానికి గౌరవార్థంగా ఆనగరపుపేరు పెట్టబడినదనియు 124 ఫిరంగులు 12 పర్యాయములు ఆ విజయ గౌరవార్థంగా మాస్కోలో కాల్చబడుననియు, నల్లసముద్రంలోని రష్యను యుద్ధనావలు కూడా ఆ దేశమయంలో ఫిరంగులను జోహారుగా కాల్చగలవనియు స్టాలిను ఒక ప్రకటన చేసెను.

నవోరోసిస్కు ఆక్రమణ ప్రయోజనం

1942 సంవత్సరం సెప్టెంబరు మాసంలో నవోరోసిస్కు రేవు జర్మనులవశమయ్యెను. సెబాస్టపూలు రేవును జర్మనులు ఆక్రమించిన పిమ్మట నల్లసముద్రంలోని రష్యను నౌకాదళమునకు రెండురేవులే ఆశ్రయములగా మిగిలెను. (1) నవోరోసిస్కు, (2) బాటూం. కాని బాటూంరేవులో పెద్దనావలు నిలువజాలవు. అక్కడ తుపానుగాలి ఎక్కువ తరచుగా వీస్తూవుంటుంది. రేవులో వుండేనావలు బయటకు పోవలసిందే లేనిచో నావలకు నష్టములుగలుగును. కనుక బాటూం రేవు రష్యను నౌకాదళానికి అక్కరకువచ్చేదికాదు. నవోరోసిస్కు ఒక్కటే అక్కరకు వచ్చేది. అదికూడా శత్రువుల వశమై యుండినందున ఇంతకాలంనుంచి రష్యను యుద్ధనావలు నల్లసముద్రంలో చాలా యిక్కట్లపాలైనవి. కాని యిప్పుడవి తిరిగి రష్యనులకు వశమగుటవల్ల ఆ యిక్కట్లు తొలగిపోయినవి. నవోరోసిస్కులో సిమెంటు ఫ్యాక్టరీలు చాలా కలవు.

నవోరోసిస్కునుండి బాటూంకు పెద్ద రస్తాకాదు. టాప్సేరేవుకు కూడా పెద్ద రస్తాకలదు. టాప్సేరేవునుంచి కిరసనాయిలు ఎక్కువగా రవాణాఅగుచుండును. నవోరోసిస్కు రష్యనుల వశమగుటంచేత టాప్సేరేవులోని రవాణాలు ఎక్కువగా సాగును.

రష్యను పురోగమనం

నెజీను పట్టణమును రష్యనులు ఆక్రమించినందువల్ల కీవునగరంవైపుకు వేగంగా దండయాత్ర సాగించుచున్నారు.

దక్షిణ యుక్రేనులో జర్మనులు జాపోరోజీవైపుకు శీఘ్రంగా పారిపోవుచున్నారు. రష్యనులు వారిని తరుముచున్నారు. నీపరు నది కంపుతిరిగే ప్రదేశానికి చేరుటకు ఇంకా ఒకరోజు రష్యనుసేన ముందునడక సాగించవలసియున్నది. నీపరువంపువద్ద జాపోరోజీ పట్టణం కలదు.

క్రిమియాలో ఉన్న జర్మనులు పారిపోవలెనంటే సెబాస్టపోలు మాస్కో రైలు మార్గంమీదుగా పోవాలి. ఆ రైలుమార్గం మీద మెలిటోపోలు అనే పట్టణం కలదు. ఆ పట్టణం పట్టుకొనుటకున్నూ ఆ రైలు మార్గాన్ని అడ్డగించుటకున్నూ రష్యను సేన ముందుకుపోవుచున్నది.

నీపరునదీవలయమునకు 50 లేక 60 మైళ్ల దూరంలో ఉన్న క్రాస్నోగ్రాదు లూజోవాడు రష్యను రష్యనులు ఆక్రమించి అక్కడకు చాలా రష్యనుసేనలను పంపుచున్నారు.

జర్మనులసేనలను రష్యారంగానికి పంపుచున్నారు

ప్రవాదా అను రష్యను పత్రిక యిట్లు వ్రాసెను.

జర్మనులు రష్యారంగానికి ఇంకా క్రొత్త సేనలను పంపుచునేయున్నారు. ఆగస్టు సెప్టెంబరుమాసములలో 212 డివిజనుల జర్మను సేన రష్యారంగంలో పోరాడుచున్నది.

లేవద్ద రేవుపట్టణం ఆక్రమణ

48 జపాను విమానాలు నష్టమయ్యెను

సైరుతిపసిఫిక్, సెప్టెంబరు 16:—

సైరుతి పెసిఫికు మిత్రకార్యాలయ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

జపాను నౌకాస్థావరమైన లేవండి ఒక మైలుదూరమున గల మలహాంగ్ అను రేవు పట్టణమును మిత్రసేనలు ఆక్రమించుకొనెను. పేవకుమీద జరిగిన పెద్ద విమానయుద్ధంలో 48 జపాను విమానాలు నాశమయ్యెను.

బ్రియాంస్కు ఇంకా జర్మనువశమై యున్నదా?

లండను, సెప్టెంబరు 16:—

జర్మను రేడియోలో నేడు గురువారం ఇట్లు ప్రకటింపబడెను:—

రష్యనులు చేసిన ప్రకటనలకు ప్రత్యక్షవిరుద్ధంగా డెస్నానదికి పశ్చిమంగా ఉన్న బ్రియాంస్కునగరం ఇంకా జర్మనులస్వాధీనమందే యున్నదని బర్లిననగరంలోని అధికారప్రముఖులు చెప్పుచున్నారు.

రూటరువిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:— బ్రియాంస్కు నగరమును జర్మను సేనలు గతరాత్రి ఖాళీచేసినవని మంగళవారం నాడు (14 తేదీని) జర్మనులు ప్రకటించిరి.

రష్యనులు ఆ నగరమును ఆక్రమించితిమని ప్రకటించలేదు. కాని డెస్నానదికి తూర్పుగానున్న బ్రియాంస్కు రైల్వేజంక్షనును ఆక్రమించితిమని రష్యనులు 13 తేదీని ప్రకటించిరి. ఆనాడే రష్యనులు డెస్నానదిని దాటి పడమటి యొడ్డునకు చేరినని జర్మనులు ప్రకటించియుండిరి.

WANTED

WANTED 350 CANDIDATES FOR Training of Railway services as Guards Station Masters, Signallers, Ticket-Collectors etc. Free quarter. Railway fare paid. Scholar ship Rs. 120/-. Apply with -/1/6 to Director, All-India Railway Commercial & Telegraph School, Daryaganj, Delhi.

అమ్మకమే

నూటికి 60 పాళ్లు గల రకము

పొటాషియం సల్ఫేట్ ముక్కలు, అమ్మకానికి గలవు. వివరములకు:- సరస్వతి కార్పొరేషన్ లిమిటెడ్, 20, గోపందప్ప నాయకవీధి, మద్రాసు.

ప్రకటన

పార్వతీపురమున మూడుపత్రికలకు న్యూస్ బెండరుగావుండే శ్రీ పి. కాళీపతి రావు గారు మరణించినందున శ్రీ పి. వి. రామమూర్తిపంతులు గారిని వారి స్వంతబాధ్యతపై మా పత్రికలు విక్రయించుటకు మా న్యూస్ బెండరుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

నోటీసు

ఇందు మూలముగా యెల్లరకు తెలియజేయడ మేమనగా మాంక్కాపురము తాలూకా, భూపతిపల్లిగ్రామం తాడువాయి నారాయణశెట్టివయిన నాకు, నా సోదరులయిన తాడువాయి నాగనుబ్బయ్య, సత్యనారాయణగార్లకు జాయింటు స్థిరాస్థికలదు. సదరు ఆస్తిని నాకు తెలియకుండా యితరుల ప్రోత్సాహముతో యితరులకు విక్రయించ వలయునని వున్నారు. సదరు ఆస్థియందు నాకు హక్కు గలదు. గాన ఇతరు లెవరైనా నా అనుమతి లేకుండా కొనకూడదు. అట్లు కొనినయెడల నాకు శాబోవు కష్టనష్టములకు కొన్నవారే బాధ్యులగుదురని యిందుమూలకముగా ఖండితముగా గ్రహించేది.

తాడువాయి నారాయణశెట్టి,
బొడ్డుచర్ల.

కావలెను

శ్రీకాకుళం డి॥ మున్సబు కోర్టులో O. S. 63/43

వాది:—శ్రీ బొబ్బిలి రాజావారు.

ప్రతివాదులు:—కర్కవల్స కేశన్న పట్నాయకు వగైరా.

కర్కవల్స కేశన్న పట్నాయకు, 2. ఈశ్వరమూర్తిస్వామి, 3. యీ అడినారాయణ ప్రతివాదులకు తెలియజేయునదేమనగా.

ఈ నెంబరులో 1 ప్రతివాది వ్రాయించి యిచ్చిన జామీను దస్తావేజు ప్రకారం దావా మొత్తం రు 595-2-10లున్నూ దావాఖర్చులు, దర్కాస్తువడ్డీవగైరాలు రాబట్టుకొనుటకు మీ పైని పై నెంబరున ఈ కోర్టులో వాదిగారు దాఖలుచేసిన దావా 30-9-43 తేదీకి నాయిదా అయియున్నది. ఆరోజు, మీరు స్వయంగాగాని, ప్లీడరుగారి ద్వారాగాని మీ ఆక్షేపణలు తెలియపరచుకోగలరు మీ పయిని Exparte decree జారీ కాబడునని తెలియజేయడమైనది.

బి. శంకర శాస్త్రి,
వాదితరపు వకీలు.

ప్రకటన

నా తండ్రిగారగు కూరేటి వెంకటరత్నదాసుగారు, వెజవాడ కాపురస్తులు, ఆంధ్రపత్రికలో 29-7-48 తేదీన ప్రకటించిన విషయములు నిజముకావు. నా పతిభిక్షి చనిపోయిన తరువాత, నా పనతిమ్మాడు రంగారావును నా దగ్గరనే వుంచుకొని చదువు చెప్పించుచున్నానన్న సంగతి మాతండ్రిగారి 17-8-43 ఉత్తరంబట్టి తెలుసుకొనగలరు. నా తండ్రి ఇపుడు మూడవ పెండ్లికి సిద్ధమై, తనఆస్థి స్వార్జితమనియు అందులో నాకు హక్కు లేదనియు మొదలైన అబద్ధపు సంగతులు ప్రకటించియున్నాడు. ఆయన నా తాతగారి సొత్తును అమ్మి తద్వారా ఆస్తిని సంపాదించినాడు. నేను హిందూ జాయింటు సమిష్టి కుటుంబమునకు చెందినవాడను. కాబట్టినా తండ్రిగారు సదరు చర స్థిరాస్థులను అన్యాక్రాంతము చేసినగాని అప్పుడుప్రోనోట్లు సృష్టించినగాని అవి చెల్లవనియు మా అన్నదమ్ముల భాగములమీద హైందింగుకానియు యిందు మూలముగా తెలియపరచుచున్నాను.

కూరేటి నాగేశ్వరరావు, మద్రాసు

RANIPEN
RANIPEN
KALE'S SALES ASSOCIATION BOMBAY

గంటలపంచాంగం

స్వభాను నం॥ భాద్రపద బహు॥ పంచమి 1943 సం॥ సెప్టెంబరు 18 శనివారం

శ॥ పం రా॥ 3 20 భర రా 6-29 శస్త్ర॥ తె 6-41 ల.

బహు॥ షష్ఠి సెప్టెంబరు 19 ఆదివారం

ఆ॥ మ రా 3-12 కృత్తి నా 6-52 శేష శస్త్ర॥ ఉ 8-19 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ భాద్రపద శు॥ చవితి శుక్రవారము

వేవల్ ప్రభువు-ప్రతిష్టంభన

నూతన రాజప్రతినిధియగు వేవలు ప్రభు ఈదేశమునకు బయలుదేరుటకు పూర్వమునిన్న 'పిల్గ్రిం విందు సందర్భమున ప్రసంగించుచు భారతదేశమున తనకొరకై వేచియున్న పరిపాలనాసమస్యల స్వల్పముగ స్పృశించెనేగాని, ఏవిషయము నను స్పష్టమగు నభిప్రాయమును వెల్లడింపలేదు. అంతమాత్రమున నాతడు, భారతసమస్యల గురించి పూర్తిగ నాలోచించి యుండలేదనగాని, తా ననుసరించవలసిన కార్యవిధానమును గురించి నిశ్చితమగు అభిప్రాయము లేర్పరుచుకొని యుండలేదని గాని తలచుటకు వీలులేదు. వేవలు ప్రభువు రెండు వత్సరములుగ నీ దేశమున సర్వసేనాధిపతిగ పని చేసి యుండుటచే, ఈ దేశమునందలి స్థితిగతులాతనికి బాగుగ తెలియును: దానికితోడు ఇటీవల రాజప్రతినిధిగ నియమింపబడిన దాది ప్రతిదినము భారత మంత్రి కార్యాలయమున కరిగి, వ్యవహారపరిస్థితుల నవగాహన మొనర్చుకొనుచుండెను. అతడీ యవకాశము నుపయోగించుకొని బ్రిటిషు ప్రభుత్వ విధానమును నిర్ణయించు ప్రముఖులగు మంత్రులతోడను, బ్రిటిషు రాజకీయ నాయకులతోడను సంప్రదించి వారి యభిప్రాయముల గూడ దెలిసికొనియుండు ననుటకు సందియములేదు. కనుక నతడీ దేశము యెడల బ్రిటిషు ప్రభుత్వ మనుసరింపవలచిన విధానమును బాగుగ దెలిసికొని, స్పష్టమగు కార్యవిధానముతోడనే వచ్చుచుండె నని భావించుట తప్పుగాదు.

వేవలు ప్రభువు తన నీదేశమున నెదుర్కొనియున్న ప్రధానసమస్యల మూటిని పేర్కొనెను. అందు మొదటిది జపాను నోడించుట, రెండవది ఆహారసమస్యను పరిష్కరించుట, మూడవది రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుట. వీనిలో రాజ్యాంగ సమస్యను పరిష్కరించిన యెడల మొదటి రెంటినిసులభముగనే సాధింపవచ్చును. ఈసందర్భమున రాజ్యాంగ ప్రతిష్టంభనను త్వరలో పడలింపజేయుటవసరమని ఉభయదేశములయందును పల్వురు ప్రముఖులు వెల్లడించుచున్న అభిప్రాయ ప్రాబల్యమును తాము పూర్తిగ గుర్తించితిమని మాత్రము వేవలు ప్రభువు నుడివెను. కాని ఆ పద్ధతి ననుసరించుటకు గల చిక్కులుగూడ తనకు దెలియునని వెంటనే ఆతడు హెచ్చరించెను. ఆ సమయమున అధ్యక్షత వహించిన క్రేన్‌బరన్ ప్రభువు, భారతీయులు తమభేదములు తొలగించుకొని ఏకీభావము కుదుర్చుకొనునరకు ఏ విధమగు రాజ్యాంగాభివృద్ధియు సాధ్యము గాదని వెల్లడించెను. ఇదియే వేవలు ప్రభువు తన యధికారకాలము ననుసరించు విధానమగునో, భారతవ్యవహారములింతలో గట్టెక్కునని గాని, ఆంగ్ల భారత సంబంధములు చక్కబడునని గాని తలంచుట కవకాశములు కనుపింపవు.

గత రెండు వత్సరములలో బ్రిటిషు ప్రభుత్వ మనుసరించిన, అవివేకమగు నిర్బంధ విధానము వలన, భారతీయుల కిదివరకుగల స్వల్ప విశ్వాసముగూడ తొలగిపోయినది. అయినను, ఇప్పటికైనను, బ్రిటిషునాయకులు తమ పొరబాటును సవరించుకొని- భారతజాతీయాశయమును మన్నించునెడల- భారతీయులు బ్రిటతో చేతులు కలిపి, సంగ్రామ విజయమునకును, సంగ్రామానంతరము ప్రపంచ శాంతిస్థాపనకును కృషిసల్పుటకు సంశయింపరు. భారతదేశము సరియగు మార్గము ననుసరించునెడల భవిష్యత్తు కడు ఆశావహముగ నుండునని వేవలు ప్రభువు నుడివినపుడు, ఇట్టి సహకారమునే అర్థించియుండును. అట్లగుచో ఈ విషయమున, భారతీయులు మొదటినుండియు "సరియగు మార్గమునందే"యుండిరి. కనుక, వేవలుగారు తలంచుచున్నట్లు కొత్తగ నితరు లెవ్వరును "భారతీయుల సరియగు మార్గమును అనుసరించునటుల ప్రోత్సహింపవలసిన అవసరము లేదు. చైనాపై సంగ్రామము సాగించుచున్న జపాను ప్రభుత్వముతో బ్రిటను ఇంకను మంతనములు జరుపుచున్నదోజలయందే, కాంగ్రెసునాయకులు జపానుచర్యను తీవ్రముగ ఖండించి, చైనాకు సహాయ మొనర్చుటకు నిశ్చయించిరి. జపాను దురాక్రమణల నిర్మూలించుటకు కాంగ్రెసు నాయకులు ఎల్లపుడును సిద్ధముగనే యుండిరనుట కింతకంటె ప్రబలమగు నిదర్శన మక్కరలేదు.

వేవలు ప్రభు ఏ సందర్భమున నేటి మహాసంగ్రామ విజయములకు భారతదేశ మొనర్చిన సహాయమును కృతజ్ఞతా పూర్వకముగ స్మరించుట విశేషము. మిత్రవ్యూహమున కంతకును మధ్యపాచ్యరంగమే ఆయువుపట్టనియు, ఆ రంగమున భారతసేనలు అతిబలముల నిర్మూలించి విజయముల సాధించియుండనిచో, సంగ్రామ పరిస్థితులిపు డింత ఆశావహముగ నుండెడివి గాదని వేవలుప్రభువు అంగీకరించెను. కాని ఇట్టి సేవలకు కృతజ్ఞతయనునదే యున్నచో భారతదేశమునకు స్వాతంత్ర్య మెన్నియో వత్సరముల క్రిందనే రావలసినది. ఇపుడే గాదు. గత మహాసంగ్రామమునకూడ, జర్మను వాహినులు సముద్రతరంగములవలె పొంగి బెల్జియం ఫ్రాన్సులను ముంచివేయునున్న సమయమున ఫ్రాండర్సునందు జర్మను ప్రవాహము నడ్డగించి—బ్రిటనుఫ్రాన్సులు సంగ్రామమునకు సిద్ధమగువరకు- శత్రువులవరించి యుంచినది భారతసేనలే గదా! గత నూరు వత్సరములు బ్రిటను ప్రపంచమున సాగించిన అనేక పోరాటములయందు విజయము చేకూర్చినది భారతీయులే ననువిషయము గూడ బ్రిటిషు రాజకీయనాయకులకు దెలియనిది గాదు. ఇట్టి సహాయములు, ఆంగ్లేయులలో సామ్రాజ్యకాంక్ష అధికమొనర్చెనే గాని, భారత దాస్యశృంఖలముల సడలింపజేయలేదు. ఇట్టి శుష్కప్రసంగములచే, భారతీయులు ఉబ్బితబ్బిబ్బులై పోవురోజులు పోయినవి. కనుక వేవలు ప్రభువు, జపాను నోడించవలె నన్నను, దేశమునందలి ఆహారసమస్యను పరిష్కరింపవలె నన్నను గూడ, ముందుగ రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగింపవలసినదే యగును. ఇందుక

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేనకు వేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) గోపాలపురము, (పయా) తణుకు, తూ॥గో॥

అస్కోకా - వీట్

స్త్రీల జననేంద్రియాలకు అమోఘంగా గణాన్నిచ్చు ఈదివ్యౌషధము అమూల్యమైన ఓషధులచే తయారు చేయబడినది. గర్భస్రావం, స్త్రీల గ్రంథుల బలహీనతను పోగొట్టుటలో మిక్కిలి ప్రశస్తమైనది. ఋతువ్యాధులకు బాగుగా పనిచేయును. మూత్రాశయరోగాలకు ఔషధరాజము. (3)

RAYMANN LABORATORIES,
Post Box No. 12210 - Calcutta
సోల్‌డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.



కత్తిపోట్లవలె నొప్పులు

ఏపని చేయుటకును అశక్తతను కలిగించి రాత్రిళ్లు నిద్రపట్టనీయక బాధించి కత్తిపోట్లవలె బాధను కలిగించు ఆ నొప్పులకు లిటిల్సు ఓరియంటల్ బామును వాడినంతనే మాయమగును.

తలనొప్పి, నడుమునొప్పి, చెవిపోటు, పిండ్లపోటు, కీళ్లనొప్పులు మొదలైనవి, యీ దివ్యౌషధముతో నివారణ కాగలవు. ఈ ఔషధము అద్వితీయమైనది. ఒకమారుపయోగించిన ఎల్లకాలము ఉపయోగించుట కుత్సహించెదరు. No. 1

లిటిల్స్ ఓరియంటల్ బామ్

నరసూస్ ఫోనియము

సదా దీర్ఘగల

పని,
ఆటలవల్ల
నీరసిస్తున్న సత్తువను
పునరుజ్జీవింప జేయగలదు.

మిగత వివరములకు పెయిలీ అడ్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
పెద్దపీస్, సేలం. MNCK-II TG

గంజాంలో బియ్యానికి అవస్థలు

ఎగుమతులకు అసమ్మతి

(మా విలేఖరుల వద్దనుండి)

బరంపురం, సెప్టెంబరు 15:— శ్రీ న్యాయపతి బలరామదాసుగారి అధ్యక్షతను ఆంధ్రభాషాభివర్ధనీ సమాజములో సభ జరిగెను. శ్రీ డాక్టరు కె. సత్యనారాయణ, జి. సూర్యనారాయణ (ఎడ్వొకేట్) తదితరులు ఉపన్యసించిరి. అందు ఈ క్రింది తీర్మానములు ఆమోదింపబడెను:—

1. బెంగాల్ రాష్ట్రంలో క్షామ నివారణ తాండవిస్తూ అనేకమందిని తన కడుపున పెట్టుకుంటున్నందుకు విచారిస్తూ ఒరిస్సాప్రధాని తనరాష్ట్రంనుండి 4 లక్షల మణుగుల ధాన్యము సప్లయి చేస్తానని చేసినవాగ్దానము, యిక్కడి ప్రజలే రూపాయికి 1½ శేర్లు కొనుక్కొని చాలీచాలని గంజి అన్నముతో సగము కడుపులు నింపుకొని, ప్రేతములతో నుండగా తనకుమాలిన ధర్మం వారుచేసినందుకు యీసభవారు ఆక్షేపిస్తూ ఆ కాగ్దానము వెంటనే కాన్సిల్ చేసుకొని ఒక్కగింజ అయినా ఎగుమతి చేసుకూడదని తీర్మానించిరి. తల 1 కి ¼ శేరు చొప్పున యిచ్చే బియ్యం చాలవుగనుక కనీసము ½ శేరు అయినా రేషన్ కార్డుమీద బియ్యం యివ్వాలని గంజాంజిల్లాకు 50,000 బియ్యంబస్తాలు దిగుమతి చేయించాలని ఉలవలు, పెసలు బస్తా 1 కి 12 రూపాయలు చొప్పున అమ్మవలయునని బియ్యంబస్తా ధర అప్పుడే 4 రూపాయలవరకు పెరిగినది గనుక యీజిల్లా నుండి ధాన్యం, లేక బియ్యం ఎగుమతి కాకుండా ఆపవలసిందని అలా ఆపకపోతే ప్రస్తుతం వర్షాలు ఏమాత్రం పైరులకు అనుకూలంగా లేనందున ప్రభుత్వంవారు జిల్లాలో ఎక్కడెక్కడ సరకు నిలవవున్నదని తెలుస్తాయో అదిఅంతా జమచేసి ఎగుమతి లేకుండా కూడా చూడవలయునని తీర్మానించిరి. బియ్యంబస్తా ధర 16-8-0 కు నిర్ణయించవలెను. రేషన్ కార్డు మీద బియ్యం తెచ్చుకొనేవారికి శక్తి ననుసరించి ఆయారకాల మనుష్యులకు వారాకి ఒకదఫా, బీదలకు రోజూనా అమ్ముచుండవలెనని, పంచదార వెనకటివలె డబుల్ కోటా యిప్పించవలెనని, పూరీ, సంబల్‌పూర్, కటక్ జిల్లాలలో పంచదార ఎంత సప్లయి చేస్తున్నారో అంత యీ జిల్లాకు కూడా యిప్పించవలెనని తీర్మానించిరి.

హైదరాబాదు

సెప్టెంబరు 14:— ఫసలీసెల 1 వ తేదీ నుండి విద్యుచ్ఛక్తి శాఖవారు మీటరున్న ప్రతి యింటివారు ఎంత ఎంత నుపయోగించవలెనో దాని గరిష్టప్రమాణము నిర్ణయింపబడినది.

త్వరలోనే నిజాంప్రభుత్వమువారు బట్టల వ్యాపారస్తులు కూడ లైసెన్సు తీసికొనవలెనని విధించెదరని తెలియుచున్నది. లైసెన్సు రుసుము నామమాత్రముగా నుండును.

సంపాదక లేఖలు :

హిందూపురములో భిక్షుకసమస్య

ఈ పురమున భిక్షుకుల సమస్య నానాటికి క్లిష్టపరిస్థితికి వస్తున్నది. ప్రస్తుతము ఈ పురమున బియ్యము బజారులో జోత్తిగా దొరకనములేదు. నందల కొలది పరగ్రామములనుండి భిక్షుకులు వచ్చియున్నారు. వీరికి ఆహార పదార్థములు సప్లయిలేనందున పురప్రజలు వీరిని పోషింపవలసి యున్నది. పురప్రజలను భిక్షుకులు చాలా ఏడిపిస్తున్నారు వీరికి పరియగు అన్నపానాదులు లేకపోయిన్నిచోట్ల చిన్న చిన్న దొంగతనాలకు సహ ప్రయత్నించి యున్నారు. ఈ పురమునగల అధికారి-అనధికారులు వీరికి నోక సౌకర్యము కల్పించి ప్రతినిత్యము అన్నదానము చేయ యిదివరలో సంకల్పించి యుండిరి కాని యిదివరకు వీరా విషయమును తలపెట్టినట్టులేదు. యిప్పుడైనను ఈ పురమున గల ధనవంతులు ఈ భిక్షుకుల సమస్యను రూపుమాపను వీరికి నోక వసతి కల్పించి పోషించు టెంతయు శ్రేయస్కరము.

ఒకపౌరుడు, హిందూపురం.

* * *

విశాఖపట్నంలో చిల్లర కఱవు

ఈ పురమున చిల్లర కఱవువలన ప్రజలకు కలుగుచున్న యిబ్బందులు వ్రాయుట కలవికాకున్నవి. పెక్కు కాఫీహోటళ్లలో టిఫిన్ తీసుకొన్నవారికి చిల్లర లేనందున వానికి బదులుగా (Tiffin Coupons) యిచ్చుచున్నారు. గవర్నమెంటు ఇంపీరియల్ బ్యాంకుకు వచ్చిన చిల్లర పెద్దపెద్ద కంట్రాక్టరులకు, "జెంటిల్‌మన్"కు తప్ప తక్కినవారలకు లభించుట బహుదుర్లభముగ నున్నది. ఈ చిల్లర యిబ్బందివలన ప్రజలకు వ్యాపారస్తులకుకూడ కష్ట, నష్టములు దినదినాభివృద్ధి గాంచుచున్నవి. కొందరు యీ యిబ్బందిలేకుండా ప్రభుత్వమువారేదైన ఉపాయ మాలోచించిన బాగుండునని పౌరులను కొనుచున్నారు.

ఒకపురవాసి, విశాఖపట్నం.

గుంటూరు మునిసిపలు పరిపాలన

తృప్తికరంగవున్నదని కలెక్టరు విమర్శ

(మా విలేఖరులవద్దనుండి)

గుంటూరు, సెప్టెంబరు 14:— గుంటూరు పురపాలకసంఘపు 1942-43 పరిపాలన నివేదిక గుంటూరు కలెక్టరుగారు పంపిన రిపోర్టులో ఈ క్రింది విమర్శలు చేయబడినవి. పట్టణములో ముఖ్యమైనరోడ్లు మంచిస్థితిలో నున్నవి. మురికినీళ్లు పారుదల విషయములో శ్రద్ధతీసుకోవాలి. ఆరోగ్యపనలోనున్న "నీటిసరఫరాస్కీము" త్వరలో పూర్తిచేయవలెను. పట్టణంలో సగముదింపుకుమాత్రము పాక్షికదొడ్లున్నవి. ఈ విషయములో పురపాలకసంఘము మరింత శ్రద్ధ పుచ్చుకోవాలి.

ఈ సంవత్సరము 12 విద్యాలయాలు ఎక్కువ చేయబడ్డవి. ఇంకా విద్యాభ్యాసానికి సౌకర్యము కలుగచేయాలి.

పురపాలకసంఘ అధ్యక్షులమీద సత్యులకు సంపూర్ణవిశ్వాసమున్నది. కైర్మన్ కవి మనరుగార్లు కలసిమెలసి యుంటున్నారు.

ఈ సంవత్సరము పురపాలకసంఘపు పరిపాలన సంతృప్తికరముగా నున్నది.

పోస్టరు లంటించినందుకు శిక్ష

హైదరాబాదు, సెప్టెంబరు 14:— అభ్యంతర కరమైన పోస్టరు లంటించినేరముపై ఆగస్టు 8 వ తేదీని అరెస్టు చేయబడిన బాలారాం రామయ్య, అంతయ్య, గార్లకు నగర రెండవ మేజస్ట్రీటు హైదరాబాదు డిఫెన్సు రూల్సుక్రింద 15 రోజుల కఠిన ఖైదు, రూ 10/- చొప్పున జుర్మానా యియ్యనిచో యింకొక వారము ఖైదు విధించెను.

నిషేధింపబడిన పుస్తకము లుంచుకొన్నందుకు బాలారాంపై యింకొక కేసు పెట్టబడెను. దానిక్రింద మేజస్ట్రీటుగారు రూ 20/- జుర్మానా, అది వసూలుకానిచో 8 రోజులు సాదాఖైదు శిక్షగా హైదరాబాదు డిఫెన్సు రూల్సుక్రింద విధించిరి.

రాయలసీమనిధి సరోజినీదేవి సానుభూతి

దక్కను హైదరాబాదు, సెప్టెం 16:— రాయలసీమనిధికి బొంబాయిలో ధనమును సమకూర్చుడానికి బయలుదేరినకొండా వెంకటప్పయ్య, చామలి నాగేశ్వరరావు, తంగిరాల రాధాకృష్ణయ్యగార్లు నేడు హైదరాబాదుచేరిరి. వీరు శ్రీమతి సరోజినీదేవిగారి భవనానికివెళ్లి ఆమెతోమాట్లాడారు. ఈ నిధికి దేవిగారు కొంతధనము నిచ్చారు. నిజాంప్రభుత్వము మీద పంతకంచేశారు. హైదరాబాదు ఆంధ్రమహిళాసంఘం పక్షమున శ్రీమతి రంగమ్మ వోబులరెడ్డి సతిగారు యీ నిధికి 50 రూపాయలు యిచ్చారు. దేశభక్తుడు పదితరులు నిన్న రాత్రి రైలెయినలో బొంబాయి వెళ్లారు. (స్వ. వి.)

జగ్గయ్యపేట

సెప్టెంబరు 15:— ఆగ 6 వ తేదీన జగ్గయ్యపేటలో ఆర్యవైశ్య గ్రంథాలయము స్థాపించబడెను. ఈ క్రిందివారిని సదరు సంఘమునకు కార్యవర్గంగా ఎన్నుకొన్నారు. శ్రీ మోపిదేవి బసవరాజుగారు అధ్యక్షులు, శ్రీ చారి సుబ్బలక్ష్మీకాంతరావుగారు కార్యదర్శి, శ్రీ రాయపూడి మురహరిగారు, రాయపూడి లక్ష్మీనారాయణ, నాగళ్ల సత్యనారాయణగార్లు సభ్యులు.

తిరువతి

సెప్టెంబరు 15:— తిరుపతి సంస్కృత కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ వేంకటేశ్వర దీక్షితర్ గారు బొంబాయి నగరాభివృద్ధి విద్యాశాల రిసర్చి ప్రొఫెసరుగా నియమింపబడి ఈ పురమును విడిచిపోవు సందర్భమున ఈ పుర "కవితాసమితి" ఆతనికి "మహోపాధ్యాయ" బిరుదొసంగి సన్మానించిరి. సభకు అనేక పండితులు కవులు వచ్చియుండిరి.

రేపల్లె

తెనాలి, సెప్టెంబరు 15:— ఈనెల 13 వ తారీఖున సాయంత్రము 6 గంటలకు రేపల్లెలో జాతీయ యువజన సంఘ ఆధ్వర్యాన శ్రీ నాగేశ్వరరావుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. శ్రీ ధూపతి కోటీశ్వరరావుగారు ప్రస్తుత రాజకీయపరిస్థితులు వివిధపార్టీల నిజస్వరూపము అనేవిషయముపై ఉపన్యసించారు.

విశాఖపట్నం

సెప్టెంబరు 14:— నిన్న సాయంకాలము మానుపాటలో విశాఖపట్నం జిల్లా కలక్టరుగా రైన శ్రీ యస్. జోసెఫ్ రెడ్డిగారి అధ్యక్షతను జరుపబడిన బహిరంగసభలో ప్రొవిన్షియల్ ఫుడ్ కేమనింగు కంట్రోలర్ గారగు రావుబహదూర్ యస్. వి. గ్రబ్బుగారు కేమనింగుయొక్క ఆవశ్యకతను గూర్చియు, ప్రాముఖ్యతనుగూర్చియు ఉపన్యసించిరి. కేమనింగ్ జయప్రదమగుటకు సహకారమగవలెనన్నచో ప్రభుత్వమువట్ల ప్రజలు సహకారము చూపవలెననిరి.

మిమ్మట స్థానికపురపాలకసంఘాధ్యక్షులగు శ్రీ యస్. పట్టాభిరామరెడ్డి బి. యల్ వకీలుగారు చిల్లరకఱవువలన ప్రజలకు కలుగుచున్న యిబ్బందులను గూర్చియు, వాటి నివారణోపాయముల గూర్చియు గంభీరోపన్యాస మొసంగిరి.

రాయలసీమలోని ఖద్దరు విడుదల

రామచంద్రారెడ్డి కమిటివారి సిఫార్సులు

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 16:— రామచంద్రారెడ్డి కమిటివారు గావించిన ఈ క్రింది సిఫార్సులను, ఆంధ్ర మహాసభ కార్యదర్శి ప్రకటనార్థమై పంపుచున్నారు.

(1) అఖిలభారత చరఖాసంఘమువారు నెలకొల్పి నడుపుచున్న వడుకు నూలు వుత్పత్తి ప్రదేశములలో వుత్పత్తిని పెంపొందింపచేసి బట్టలను విడుదల చేయించుటకుగాను యిదివరకు వారు ఖర్చుపరచుచున్న సొమ్ముగాక అదనంగా కనీసము ఒక లక్ష రూపాయిలయినను పెట్టుబడి పెట్టి పని చేయించవలసినదని అఖిలభారత చరఖాసంఘమువారిని కోరుట అవసరము.

(2) అఖిలభారత చరఖాసంఘమువారికిని, ఖద్దరు వుత్పత్తివిషయములో పనిచేయుచున్న నమ్మకమగు యితర సంస్థలవారికిని తగు గ్రాంటులనిచ్చి తోడ్పడవలసినదిగ ప్రభుత్వమువారిని కోరవలెను. గవర్నమెంటువారిచ్చు గ్రాంటు క్షామబాధితులకు తోడ్పడుటకుగాను రాయలసీమ కరువు ప్రాంతములలో మాత్రమే వినియోగపరచవలెను. కరువుసత్రములవలె రాలక్రింద ప్రభుత్వమువారు రోజు 1 కి లక్షరూపాయిల ఖర్చుపరచుచున్నారు. అందు చే ఖద్దరు వుత్పత్తి ద్వారానూ, విడుదలద్వారానూ, క్షామబాధితులకు వడుకు నూలు వారికి, చేతవాంచ్రమను పోషించు నిమిత్తమై ఒకటి రెండు లక్షల రూపాయిలు ఖర్చుపరచుట ఒక ఎక్కువ క్రమములోనిది కాదు. యీ రెండులక్షల రూపాయిలు ఖర్చుపరచినయెడల అనేక కుటుంబములను పోషించినవారవుదురు. అక్కడ ఉత్పత్తియగు బట్టలు దేశములోని అన్ని ప్రాంతములకు పంపించి విడుదల చేయించుట ఒక కష్టమయిన పనికాదు. అఖిలభారత చరఖాసంఘమువారు చేయవలసినదల్లా ఘాపాత్రమగు ఖద్దరు ఉత్పత్తి వ్యాపారమునకును రాచకీయమునకును ముడిపెట్టుట ధర్మముకాదు. యేకారణము చేతనైనను అఖిలభారత చరఖాసంఘమువారు యీ గ్రాంటుయిచ్చుటకు ప్రభుత్వంవారు అంగీకించనియెడల రాచకీయ వ్యాపారములతో ఏవిధమైన సంబంధములేక కేవలము క్షామబాధితులతోడ్పాటు నిమిత్తమై పనిచేయుచున్న యితర ప్రముఖ సంస్థలకైనను యీ గ్రాంటు నిప్పించి అక్కడ నిల్వవున్న ఖద్దరు బట్టలను వెంటనే విడుదలచేయించి వుత్పత్తి వ్యాపారమును పెంపొందింపచేసి క్షామబాధితులకు తోడ్పడుట చాల ముఖ్యము గవర్నమెంటువారు ఖర్చు పరచుచున్న ఖర్చు యీవిధముగ ఎక్కువ వుపయోగకారి కాగలదు.

(3) బొంబాయి మొదలగు ప్రాంతములకు రాయలసీమలో కరువువున్న ప్రాంతములలో వుత్పత్తియగు బట్టలు ముడిపదార్థములు యితర పారిశ్రామిక వస్తువులు మొదలగునవి రవాణాచేసికొనుటకు తగు అవకాశములు సౌకర్యములు యిప్పించవలసినదని ప్రభుత్వమువారిని రైల్వేవారిని కోరవలెను.

(4) ఇప్పుడు నిల్వవున్న ఖద్దరుబట్టల వెంటనే అమ్మించి ఆంధ్రమహాసభవారున్న రాయలసీమ కరువుబాధితులకు తోడ్పడవలెనని హృదయపూర్వకముగ సంకల్పించు ప్రతివారును మూడ వెంటనే తగు ప్రయత్నములు గావించవలెను. అందుకుగాను ప్రదర్శనములు జరిపించవలెను. ప్రతివారు రాయలసీమ బట్టలు అందచేయవలెను. యితర విధముల తోడ్పడవలెను. యీ పని అంతయు జరిపించుటకు ముఖ్యముగ కోస్తా ప్రాంతములవారి ప్రధాన కర్తవ్యమై వున్నది. యీ విధముగ తోడ్పడవలెనను సంకల్పముతో సుమారు రు 5,000/- ఖద్దరుబట్ట మేము ఖరీదునకు కొన్నాము యీ ప్రకారం ఖరీదుచేసుకొంటేనే గాని యీ పనిలో నిమగ్నులయిన వారూ జీవనోపాధి లేకపోవడం మేము గమనించినాము. మేము బట్టలు కొన్నందువల్ల యీ వ్యాపారము సాగించి వుత్పత్తి హీనత లేకుండా వడుకు నూలు వారూ పని సాగిస్తామని యజమానులవాగ్దానము చేసినారు.

(5) యీ విధముగ తోడ్పడినయడల కొంతఖర్చు కాగలదు. కొంతనష్టము కలుగవచ్చును. యిట లాభము చూచుకొని చేయుచున్నపనికాదు. రాచకీయ దృష్టితో పూనుకొనలేదు. కేవలము క్షామబాధితులకు తోడ్పడుటకే యీపని సంకల్పించినాము ఆ దృష్టితోనే యీ విధముగ పని కొనసాగించవలెనని ఆంధ్ర మహాసభవార్ని ఆంధ్ర ప్రముఖులందర్ని మేము కోరుచున్నాము. ఆర్థికంగా రాయలసీమలో వున్న ప్రజలకు యీ తోడ్పాటు సర్వవిధముల సహకారి కాగలదు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 17:— 1-0 కు

పవరను 1-కి	(తోళుధర)	52-0-0	
పవరను 1-కి	(చిల్లర ధర)	52-4 0	
పెట్లా బంగారు	(తులం)	73-4-0	
సీసపు వెండి తులము 100-కి	(రేటు)	117-0-0	
వెండి తులం	1-కి	1-3 0	

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 17:—

(581 పా॥ బా॥ 1-కి ఎక్సు పోస్టాగిడ్డంగులు)		
క్రొత్తరకం మెషిక్ పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	80-10-0	84-4-0
,, బజారుధర ,,	92-8-0	93-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి		
చెక్కురకం	178-0-0	
ఎక్స్‌పెల్లర్	177-0-0	178-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		16-8-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		210-0-0
పక్కిర		
కాన్పూరు	48-15-8	46-5-9

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, సెప్టెంబరు 17:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ. పై.
34/2 నిప్పాన్ చలవరకం	37-4-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ) స్టాకులేదు
(150 నెం. 1) జోతి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	18-10-0
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు	12-10-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు	30-12-0
80 నెం (5 పౌనులు)	21-8-0

ఫోర్టు సెంటు జార్జి గెజెటు

(14—9—43)

గుంటూరుజిల్లా బుణాల పరిష్కారపు బోర్డుగా 1943 నవంబరు 10 వ తేదీవరకు యీ దిగువవారు నియమింపబడిరి:—

రిజిస్ట్రేషనుజిల్లాల ఆఫీసరు, గుంటూరు. అధ్యక్షులు, ఎ. శ్రీపతినాయుడు, బి. గోవిందరావు, ఎం. ఏ. బి. ఎల్. గార్లు సభ్యులు.

పనుహెంపు లేక అలూ (జనుము నారనంటిది) చన్నరాష్ట్రమునుండి యితరచోట్ల పరిశ్రమలశాఖ డైరెక్టరు అనుమతిలేనిదే ఎవ్వరును సెప్టెంబరు 10 నుండి ఎగుమతి చేయరాదని డిఫెన్సు రూల్సుప్రకారం ప్రకటించబడెను.

న్యాయశాఖ

శ్రీ కె. వెంకట్రామయ్యగారు తిరువన్నామలైయందు, కె. రామలింగేశ్వరరావుగారు, ఏలూరులోను అరికేరి బాపప్ప, ఎం. రుస్తుంజి, గౌజు బాషాసాహెబు, పి. కె. రామారావుగార్లు గుంటకల్లులోను, సుత్తి హుసేను పీరాసాహెబు, సుత్తి ఎల్లారెడ్డి, పప్పుసెట్టి వెంకటయ్య, శ్రేష్టిగార్లు సుత్తిలోను, అవధానం వెంకటసుబ్రహ్మణ్య శర్మగారు తాడిపత్రిలోను బెంచి మేజస్ట్రీటులుగ నియమింపబడిరి.

మదరాసులో గౌరవ ప్రెసిడెన్సీ మేజస్ట్రీటులుగా యీ దిగువవారు నియమింపబడిరి:— పి. రంగస్వామి నమ్మాళ్వారు, ఖా. బ. మ. మూసానేటు, రా. సా. పి. ఎస్. లోకనాథ మదల్యారు, ఎస్. శ్రీనివాసన్, ఆర్ కృష్ణమాచారి, పి. ఆర్ రామనాథన్, చంద్రన్, నటేశన్, సి. ఎస్. లోగనాథ మదల్యారు, వేదనాయకం శాస్త్రులు, కె. సుల్తాన్ మొహియద్దీను సాహెబు, సి. హెచ్. షేకు మహమ్మదు సాహెబు, పి. కె. కృష్ణమాచారిగార్లు.

కడపలో సబుజడ్జికోర్టు యీనెల 8 వ తేదీనుండి రద్దుచేయబడింది.

సబుజడ్జీలు

అబ్బుసు సత్తారుగారు గుంటూరునుండి శ్రీకాకుళమునకు, ఎస్. పి. పార్థసారథిగారు కుంభకోణంనుండి గుంటూరునకు సబుజడ్జీలుగా మార్చబడిరి.

పి. రామలింగస్వామిగారు మదనపల్లి డిస్ట్రిక్టుపోలీసు సూపర్నెంటుగా నియమింపబడిరి.

ఎ. శివరామకృష్ణయ్యరుగారు ఏబారుకో ఆపరేటివు డిస్ట్రిబ్యూటరుగ నియమింపబడిరి.

డా॥ ఎ. సి. పెరైరాగారు అనంతపూరునకు, డా॥ బి. శంకరరావుగారు కృష్ణాజిల్లాకు, జిల్లా సర్జనులుగ మార్చబడిరి.

ఐ. వి. శేషగిరిరావు నాయుడుగారు తాడేపల్లిగూడెం ధాన్య కొనగోలు ఆఫీసరుగ నియమింపబడిరి.

కె. పి. బాలకృష్ణమాచారు కె గోపాలకృష్ణయ్యగారు, అనంతపురం అసిస్టెంటు ఇంజనీర్లుగ నియమింపబడిరి.

టి. సూర్యనారాయణగారు, కందుకూరులోను, పి. కృష్ణమూర్తుపుగారు శ్రీకాకుళంలోను ఎకైనాజు ఇన్‌స్పెక్టరులుగ నియమింపబడిరి.

R.

మీ రేషను కార్డును యితరులకు ట్రాన్సుఫరు చేయవద్దు

అది నేరము.

ముద్దులొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును బడయజాలని గొప్ప ఆస్తి ముద్దులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే సిసలైన సబ్బు. వేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసనల్

కలకత్తా కెమికల్



వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

మన ఆంధ్రు లెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునసే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనవలెను. దళసరికాగితాలు. కాలికోలైండు రు 6/- మాత్రమే పంపి రైలు స్టేషన్ తెలుపువారికి ఖర్చులుభరించి పుస్తకమంపెదము. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.

సదా ఆనందము!

మీ బిడ్డ ఆరోగ్యం బయటలో మీ తేరూపాలు ఆర్థ చేయుచు. జీర్ణకోశంలో అస్వస్థత కలిగినప్పుడు, పండ్లూడటం ప్రారంభం అయినప్పుడు లిట్రు అలంబిక్ గ్రైప్ క్యూర్ నియ్యండి.

అలంబిక్ గ్రైప్ క్యూర్ పిల్లలు [illegible] దగ్గు, కడుపునొప్పి, మొదలగు అస్వస్థతలను వెంటనే నివారించి ప్రశాంత కలిగించు. ఇదొక్కటి ఎల్లప్పుడూ ఒక బుడ్డి వుంచుకోవాలి.

నమ్మకంగా పనిచేస్తుంది.

గ్రైప్ క్యూర్

అలంబిక్ కెమికల్ వర్క్సు కం. పని లిమిటెడ్. బరోడా

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.
In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—
R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. :: Tele: 'OVERMATCH'

ప్రతీ సంతానం సహజమైన కోరిక
లోరీ
తాగాని పసలతో నొందిన్తుంది
లోరీ అంతటా వారుకును
క్రీసరుకుటీరం లిమిటెడ్.
మదరాస్

కార్సు ఆఫ్ కార్లిసిల్
సాగుచునే యున్నవి

యుద్ధ సైనికులందరకు, సాధ్యమైనంతవరకు మా సివిలియనులకు ప్రత్యేకముగా విదేశములలో ఖాతాదార్లకు ఖ్యాతిగాంచిన మా బిస్కట్లను యింకను తయారుచేయుచుంటిమి.

కాని సైనికులకు అధిక్యమివ్వవలసి యున్నది.

అనగా కొంతమంది సివిలియనులకు ప్రత్యేకముగా విదేశములలో నున్నవారికి తక్కువగను. కాని రవాణాలు త్వరలోనే తిరిగి ప్రారంభింపబడును. మేము సాగించుచున్నాము సాగించుచునే యుందుము.

CARR'S TABLE WATER BISCUITS
కరకరలాడుచుండును, తేలికైనవి, బలమునిచ్చునవి, రుచిగలవి.
MADE ONLY BY
Carr's of Carlisle
ENGLAND
CSS3

KOLYNOS
DENTAL CREAM

నాణ్యతకు, శుభ్రతకు గుర్తు

పండ్లను శుభ్రంగా, మెరుస్తువుండునట్లు చేయటానికి కొలినాస్ డెంటల్ క్రీం ప్రశస్తమైన డెంటిఫ్రైస్ అని ప్రపంచములోని దంతవైద్యులు 35 సం॥గా కొనియాడియున్నారు. ఇన్ని సంవత్సరములుగా ప్రపంచాని కంతటికి సేవచేసిన కొలినాస్, నాణ్యతకు, శుభ్రతకు చిహ్నమైనది.

ప్రపంచపరిస్థితులు, ఓడలసమస్యలు, యితర దేశాలకు రవాణాచేయడమునకు అంతరాయం కలిగించినా, అమెరికాలోని కొలినాస్ కంపెనీవారు కొలినాస్‌ను తయారుచేయుచు, మిత్రదేశాలకు, పీలగుచోట్ల కెల్ల రవాణా చేయుచున్నారు. శాంతిస్థాపన వినతర్వాత, దంతాలను, శుభ్రంగాను, తెల్లగాను, ఆరోగ్యంగాను ఉంచుకుంటానికి కొలినాస్ దొరకుతుంది.

KOLYNOS
The World's Favorite
DENTAL CREAM
THE KOLYNOS COMPANY, 22 East 40th Street, New York, N. Y., U. S. A.

KOLYNOS DENTAL CREAM

No. KIA 3

రాయలసీమలో ఖద్దరు ఉత్పత్తి

అనంతపురం నిర్ణయములను బలపరుపవలసిన ఆవశ్యకత

మదరాసు సమావేశం విషయమై దేశభక్తుని విజ్ఞప్తి

శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులు గారిట్లు వ్రాయుచున్నారు:—

ఆంధ్రమహాసభా కార్యనిర్వాహకవర్గము వారును, స్థాయిసంఘమువారును అనంతపురమున జులయి 15 తేదీనమా సత్తిలో ఆగస్టు 25 తేదీన సభలు జరిపి చేసిన తీరుమానములను రామచంద్రారెడ్డి కమిటీవారి నివేదిక ననుసరించి అవసరమైనంతవరకు పునర్విమర్శ చేయుటకు కార్యదర్శిగారైన శ్రీ వన్నెటి సత్యనారాయణపంతులుగారు ఈ నెల 17 తేదీన చెన్నపురిలో సభలు జరుగునని నోటీసులు పంపియున్నారు. రామచంద్రారెడ్డి కమిటీవారి నివేదికలోని యంశములు తెలిసినవేగాని పునర్విమర్శకు అవసరమును పరించి గాని ఏ తీర్మానము నెంతవరకు ఎట్లు సవరణచేయవలెనో తెలుసుకొనుటకు గాని శక్యముకాదు. ఇంతస్వల్పకాలముక్రిందట చేయబడిన తీర్మానము పునర్విమర్శచేయుటకు మిక్కిలి బలమైనకారణముండితీరవలె. కాబట్టి ఇంతకంటె ఎక్కువ అవకాశముతోడను పునర్విమర్శకు కారణము కొంతవరకైన సూచించి రూ సభలు గావించిన యుక్తముగ నుండెడిదని తోచుచున్నది.

అనంతపురమున గావించిన తీరుమానముల విషయము స్వయముగ నాకు తెలుసును గాని పునర్విమర్శన నిమిత్తము చేయబోవు సభకు నేను వచ్చుటకు అవకాశములేదు గావున నా యభిప్రాయమును ఇందు తెలుపుచు దానిని సభ్యులు దయచేసి గమనింపవేడుచున్నాను.

వస్త్రములుకొనుటకు గ్రాంటు

అనంతపురములో చేయబడిన తీర్మానములలో రెండు ముఖ్యమైనవి. అందు మొదటిది ముప్పదివేల రూపాయలకు వస్త్రములు కొని వస్త్ర విహీనులైన బీదలకు పంచిపెట్టుట, రెండవది యిరువదివేల రూపాయలు ఖద్దరు ఉత్పత్తికి వినియోగించుట. ఇచ్చు మొదటి తీర్మానము పునర్విమర్శకు రాదనియే నా యోచన. ఈ తీర్మానము నయుమైన చర్చ జరిగినప్పుడు సభ్యులలో కొందరు వసూలుకాబడిన క్షామనివారణనిధి యంతయు చెంటపెంటనే ఖర్చుపెట్టి ఆర్తులైనవారికి బాధ నివారణచేయుటయే కర్తవ్యమని వాదించిరి. మేము మరికొందరము ఆ ద్రవ్యమంతయు ఖర్చుపెట్టినను లక్షలాదిగనున్న ఈ బీదలకు ధూపమునకు జాలనియు, ఇది యంతయు ఒక్కపూటలో ఖర్చు పెట్టవచ్చునుగాని అందువలన ఈ పేదవారిలో నొకొక్కరికి పిడికెడు గంజలుగాని చేరెడు గుడ్డ యైన నందజేయజాలము గావున ఏ కొన్నివేల మందికో చిరకాలము స్థిరమగు జీవనము కల్పించగల ఖద్దరుపుత్పత్తి పనిలో వినియోగించుట యుక్తమని వాదించితిమి. ఇట్లు వాదప్రతివాదములు దీర్ఘముగ జరిగినప్పిమ్మట సభ్యులందరును అందు కంగీకరించిరి. ముప్పదివేలరూపాయలకు కొనవలసిన వస్త్రములు ఎల్లువస్త్రములా లేక ఖద్దరా యను ప్రశ్న కూడ బయలుదేడలేదు గాని ఖద్దరు ప్రియులగుటచే తమ మిల్లువస్త్రములు చౌకధరకు గిట్టుచున్నది గావునను ఎక్కువమందికి వస్త్రములియ్యవచ్చుననియు ఖద్దరుకు యిరువదివేలు ప్రత్యేకించబడియేయున్నది గావునను చౌకధరకు గిట్టెడి వస్త్రములు కొనుటయే యుక్తమనియు పలువురు నొక్కి చెప్పగోరగి ఆ విషయము స్థానిక ఉపసంఘమువారి తలంపుకొనవచ్చునని నిర్ణయించబడుటచే కాబోలును ప్రత్యేకముగ తీర్మానము చేయబడలేదనే నా జ్ఞాపకము.

వస్త్రముల ఉత్పత్తికి గ్రాంటు

ఇకను ఇరువదివేల రూపాయలను ఖద్దరు పుత్పత్తి నిమిత్తము అని తీరుమానించబడినదిగాన ఆ రాత్రి జరిగిన కార్యనిర్వాహక వర్గసభలో ఒకొక్కజిల్లాకు మూడేసివేల రూపాయల పరుసైనదు వేలు పంచునట్లును అందులో బళ్లారికి నాలుగువేలు ఇచ్చునట్లును తక్కిన మొత్తము నిల్వగా యుంచునట్లును తీర్మానము గావించబడినది. అప్పుడే గలది మొత్తములతో ప్రతిజిల్లాలోను ఉత్పత్తి స్థానము స్థాపించుటచే ఖర్చులకే చాలసొమ్ము వ్యయమై నష్టము కలుగునుగాన సహకార సంఘములుగా రిజిష్టరు చేసి నట్లయిన మూలధనమునకు అయిదు రెట్లు రాబట్టి వ్యవహారము విరివిగా సాగించి నష్టము లేకుండ పనులు జరిపించవచ్చునని నా యితము నిశ్చయించబడినది. పిమ్మట సత్తిలో జరిగినసభలో ఆయా జిల్లాలవారు వారివారి జిల్లాలకు ఇయ్యబడిన మొత్తములకు ఇన్నిమడిగ చేర్చినయెడల ఆ మేరకు మొత్తములకు అయిదురెట్లు సహకార సంఘముల డిపార్టుమెంటువారిచే లభించవచ్చును. గాన మొత్తమున రాయలసీమలో ఈ పదిహేను వేల ఖాయు నివారణనిధి ఉపయోగించి రమారమి రెండు లక్షల మూలధనముతో ఖద్దరు వ్యవహారము నడిపించవచ్చుననియు అందువలన రాయలసీమలో వేల వేల జనులకు జీవనము కలిగి క్షామదేవతకు కాలు నిలుపుట కంతగా అవకాశము లేక పోవచ్చుననియు ఆశలు పురికొల్పబడినవి. ఆ ప్రకారము రెండు జిల్లాల వారు వారికియ్య నేర్పడిన మొత్తములకు ఇబ్బడిగ సొమ్ము వసూలు చేసినట్లు తెలియవచ్చుచున్నది.

నిర్ణయమును తారుమారుగావించు ప్రయత్నం

ఇంతదూరము యుక్తాయుక్త విచారణ జరిగినపిమ్మట అంగీకరింపబడి దానినను సరించి జిల్లాల యుపసంఘమువారో ఇబ్బడిధనము సమకూర్చుట కేర్పాటులు చేసుకొన్న పిమ్మట ఆతీరుమానమును తారుమారుచేయజూచుట ఎవ్వరికిని న్యాయముగాదు. ఖద్దరు విషయమై అభిమానములేనివారును, దానిపై విరుద్ధభావము కలవారును తీరుమానమును భంగపరచవలెనని యభిలషించు చుండవచ్చును గాని దానివలన కలుగగల ప్రయోజనమును వారు గమనించలేకపోవుట శోచనీయము. తాడిపత్రిలోని మూలం ఖాదీప్రతిష్ఠానమువలన ఎన్నివేలజనులు జీవనము జరుపుకొనుచుండిరో తెలుసుకొనినయెడల ఇట్టివిరుద్ధభావమునకు స్థానము లేదని స్పష్టమగును. మరియును యుద్ధపరిస్థితులవలన మిల్లుగుడ్డయైనను దొరకక దురవస్థ సంప్రాప్తమగుటచే రాట్నములు పట్టెలందును, పట్టణములందును ఇంటింట వెలసి మహాత్మాగాంధివారి రాట్నసందేశమునందలి సత్యము దేశమందంతట మూలమూలల చాటింపబడినది. రాట్నమే శరణ్యమైనది. ఇంతలో మిల్లుగుడ్డ చౌకయైన మాత్రమున ఖద్దరును నిరసించుట దానివలన జీవనము చేయుచున్న వేలాదులనోట మట్టి గొట్టుటయేయగును. కాబట్టి పైనుదిలిన ఖద్దరునుగూర్చిన తీరుమానమును సవరణ చేయక ఇదివరకు చేయబడిన ఏర్పాటులు సాగనిచ్చుటకు సభ్యులందరు తప్పక తోడ్పడవేడుచున్నాను.

మరియును ఖద్దరుసంస్థలు స్థాపించినపిదప నానిలబడించుటకు తగినవారు దొరకరను అవిశ్వాసమునకు తావులేదు. ఈకాలమున విశ్వాసపాత్రులును, ఖద్దరు వ్యవహారము తెలిసినవారు దొరకకపోరు.

ఒక హెచ్చరిక

ఇంకొక విషయము గూడ యోచించతగినది. మిల్లుగుడ్డకు కరవై ఖద్దరే శరణ్యమైన కాలములో లాభదృష్టితో అదివరకున్నదును ఖద్దరు సంగతి ఎరుగని వర్తకులనేకులు పలు కష్టములకు లోనై ఎంతయో ప్రచారము చేసి ఎంతద్రవ్యమో వ్యయపెట్టి దేశమున అదృశ్యమై పోయిన పురాతనవృత్తియగు చేనూలు వస్త్ర నిర్మాణము పునరుద్ధరణ చేసిన అఖిలభారత చరఖాసంఘమువారి నియమములను తిరస్కరించి పనివాండ్రకు స్వల్పమజూరీలనిచ్చి అమితలాభములు బడసియుండిరి. ఇప్పుడు మరల మిల్లుగుడ్డ చౌకయైనందున నన తాము నిర్మాణము చేసిన ఖద్దరు అంత నిలిచిపోవుటచేత నష్టమునుండి తప్పించుకొనవలెనని అసలుధరలకే తమ వద్దనున్న గుడ్డను ఇచ్చెదమని మాత్రము వారిసరుకును విడుదల చేయుటకును అఖిలభారత చరఖాసంఘ ఆంధ్రశాఖవారి ఖద్దరు పుత్పత్తి స్థానములలోను, మూలంఖద్దరు ప్రతిష్ఠాన వారియొద్దను నిల్వయున్న ఖద్దరును క్రయించుకొనుటకు సమ్మతించక పోవుటయు ఎంతన్యాయమో సభ్యులు గమనించగోరుచున్నాను. చరఖా సంఘమువారు వారి నియమావళి ననుసరించిన కమిషన్ ఇచ్చుటకు సిద్ధముగానున్నప్పుడు వారినిల్వయకును విడదలచేసి వారిక్రింద నున్నపని వాండ్లకు జీవనోపాధి తిరిగి కల్పించుటకు మిక్కిలి న్యాయముగాని వ్యాపారదృష్టితో ఖద్దరు పుత్పత్తిచేయించి పనివాండ్రకు స్వల్పమజూరీలనిచ్చి లాభములు చూరగొన్న వర్తకులకు సహాయముచేయుట విపరీతధర్మము. గా రిప్పుడు హెచ్చుకమిషన్ యిచ్చిన నిచ్చెదరుగాక. వారికి సహకారమొనర్చి రాయనూనుసారము హెచ్చుమజూరీల నిచ్చి ఇంతకాలము పనివాండ్రను పోషించుటచేత హెచ్చుకమిషన్ ఇయ్యజాలని అఖిలభారత చరఖాసంఘ ఆంధ్రశాఖవారిని, మూలం ఖాదీప్రతిష్ఠాన వారిని నిరసించుట న్యాయమని దేశాభ్యుదయము గోరువా రెవ్వరును అంగీకరింపజాలరు. కాబట్టి 19 తేదీనాటి సభకు హాజరైనసభ్యులు ఈ విషయము లన్నియు చక్కగ యోచించి నిక్కముగ దేశయుక్తమును న్యాయమైనమార్గమును అవలంబింతురు గాక.

గరుడ గర్వభంగం

జైలెర్లరు బలరామయ్యగారు భారతి నువ్విళ్లూగునులో 'గరుడ గర్వభంగం' తెలుగు చిత్రాన్ని అద్భుతంగా తయారు చేసున్నారు. ప్రస్తుతం పూటింసజరుగుతున్నది. విశ్వరూపప్రదర్శనం. వేయితలల ఆదిశేషుడు సింహాహాహానాలు, ద్వాదశాదిత్యులు ఈ మొదలైన పురాణోక్త దృశ్యాలన్నిటిలోనూ అతిభయంకరంగా తళుకొరను తున్నది. ఈ చిత్రం దశరాపండుగకు ఆంధ్రదేశంలో విడుదల చేయబడును.

ఈ వారపు చిత్రాలు

తెలుగు:
వెల్లింగ్టన్—"సుమతి"
సరస్వతి—"బాలనాగమ్మ"
పన్—"పార్వతీకళ్యాణం"

అరవం:
బ్రాడ్వే—"పుదేరా కుచేల"
ప్రభాత్—"శివకవి"
సాగర్ క్రాన్ } "మంగమ్మ శపథం"
కినిమా సెంట్రల్—"పరశురామర్"

హిందీ:
పారగన్—"దూహై"
స్టార్—"కిస్ మెట్"
సెలెక్ట్—"రాణి"

ఇంగ్లీషు:
న్యూ ఎల్‌ఫిన్‌స్టన్—"Gold Rush
మినర్వా—"Son of Fury"
రాక్సీ—"Q Planes"
న్యూగ్లోబ్—"The Glass Key"
వెస్టుఎండ్—"In This Our Life"
కాసినో—"The Black Swan"

NEW GLOBE న్యూ గ్లోబ్
ఫోన్: 86266.
17-9-43 మొదలు 20-9-43 వరకు
ప్రతిరోజు మధ్యాహ్నం గం 3-30, 6-30 లకు
శుక్ర, శని, ఆదివారములు
రాత్రి గం 9-30 లకు ఎక్‌స్ట్రా ప్రదర్శనం
ప్యారమౌంటు వారి
"THE GLASS KEY"
నటీనటులు:—BRIAN DONLEVY
ALAN LADD
VERONICA LAKE
ఇదివర కెన్నడు కనివిని ఎరుగని
గొప్ప చిత్రము
తాజాయుద్ధవార్తలు, "Angels of Mercy"
అను ఇండియా భోగట్టా చిత్రములు.

అక్టోబరు 1, శుక్రవారంనుంచి
ఎన్నాళ్లనుంచో ఎదురు చూస్తున్న
"ARABIAN NIGHTS"
టెక్నికలరుచిత్రం ప్రదర్శింపబడును.

ROXY రాక్సీ
17-9-43 నుండి 20-9-43 వరకు
ప్రతిరోజు గం 6-30, 9-30 లకు
శుక్ర, శని, ఆదివారములు మధ్యాహ్నం గం 3-30 లకు
యిక్‌స్ట్రా ప్రదర్శనము.
కొలంబియావారి చిత్రము.
LAURENCE OLIVIER, VALERIE HOBSON, RALPH RICHARDSON
నటించిన
"Q PLANES"
తాజా యుద్ధవార్తలు "Strong Point"
అనే ఇండియా భోగట్టాచిత్రాలుకూడ చూపబడును.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.
లోకల్ ఆఫీసులు: ఎస్‌ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాకం.
మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.
అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందా వేయబడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (30-6-43) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా
సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లు మిండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవమీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.
ఎన్. గోపాలఅయ్యర్,
శెక్రటరి.

రూ 60,000 ల ఆభరణాలు
యిచ్చివేయబడుచున్నవి



మా మినర్వాగోల్డు అందరికి తెలియటానికి ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు, ఒకజత చెవిపోగులు, ఒకజత ఫ్యాన్సీగాజులు, 2 ఉంగరాల సెట్టును, తగ్గింపును తీసివేసే లోపల వ్రాసుకునేవారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలుబంగారంవలె వుండి, అసలు బంగారముతో కలుస్తుంది. బొమ్మగల కౌంటలాగు, పూర్తివివరాలు ఉచితం. 1 (2-79)
MINERVA GOLD CORPORATION
PUTLIGHAR, (An. P.) AMRITSAR.

3 వ వారము
—— సరస్వతి టాకీస్‌లో ——
18-9-43 శనివారం నుంచి
కాంచనమాల, పుప్పవల్లి తదితరులు నటించిన
బాలనాగమ్మ
(తెలుగు)
రోజు 2 ఆటలు: సాయంత్రం గం 5-30, 9-30 లకు.

5-వ వారం
—— వెల్లింగ్టన్‌లో ——
ది 18-9-43 శనివారంనుంచి
కన్నాంబ, సి. ఎస్. ఆర్.
నటించిన
"సుమతి"
(తెలుగు)
శుక్ర,శని, ఆదివారాలలో రోజు 3ఆటలు: మధ్యాహ్నం గం 3, 6-30, 9-30 లకు.
ఇతరరోజులలో 2 ఆటలు: సాయంత్రం గం 6-30, 9-30 లకు.

10-వ వారం
అశోక్‌కుమార్—ముంతాజ్‌శాంతి
నటించిన:
బొంబాయిటాకీస్‌వారి
"కిస్మత్"
స్టార్ టాకీస్‌లో
రోజు రెండాటలు: సా॥ గం. 6-15, 9-30
శని, ఆదివారాలలో మ॥ 3-15 మ్యాటనీ.
ఇండియాలో అంతటా, దిగ్విజయంగా ప్రదర్శింప బడుచున్నది.

జమ్మూద్	-	హైదరాబాదు (డక్కన్)లో రజతోత్సవ వారము	
గైటీ	-	తిరుచినాపల్లి	8-వ వారం
ప్రభాత్	-	బెంగుళూరు సిటీ	5-వ వారం
చాముండేశ్వరి	-	మైసూరు	అన్నింటినీ మించిపోయింది.

త్వరలో వస్తోంది:
కాన్ — కాలికట్ — బాలాజి — మెంగుళూరు.

వసంతకుసుమాకరము
మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనతకు, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.
1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

మధుర-ట్రాత్ ఫుల్ మాన్సూన్ ఫాక్టరింగ్ కంపెనీ,
రెడీ మేడ్ దుస్తులలో
ఫ్యాషన్‌లకు వెట్టినదీ పేరు!
నాణ్యమయిన దుస్తులు; సరసమయిన ధరలు.
Truthful READY MADE CLOTHES
ఇండియా అంతట అమ్మబడుచున్నవి.

అపూర్వశక్తి - పరీక్షించుడు!
ఈ అపూర్వమణి నోటిలో నుంచుకొని మరల తియువరకు, నీళ్ళపట్టుకోవుము అత్యర్థాహము ఘనపుష్టి కలిగించు గొప్ప రహస్యము.
రసమణి
చాయగా ఫ్లాటులేదు. ఒక వారమువరకు ఒక మణి రు. 10 అటుతర్వాత రు. 13. వెంటనే ఆర్డరు యివ్వండి.
జాబులు యింగ్లీషులో వ్రాయండి.
K. S. Pathi Medical Hall, Palani S. I.

కుష్ఠు, బొల్లివగైరా
మేహపుచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

"లివరైట్స్"
పిల్లల కడుపులో జిల్లవ్యాధికి

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Preatrika Pss, 7, Thambu Chetty Street, Madras.